"మా తెలుగు తల్లికీ మల్లెపూదండ, మా కన్న తల్లికీ మంగళారతులు" అంటూ, ఆమె ఒక విశిష్టమైన తియ్యదనం, మరొక విధమైన "కంచు" తనం మేళవించిన తన గొంతుతో గానం చేస్తూవుంటే, తెలుగువాడి గుండె దేశభక్తితో గుబగుబలాడేది: శ్రుతి మనోహరమైన ఆమె కంఠ మాధుర్యానికి ముగ్ధ మయ్యేది.

"నీ ఆటలే ఆడుతాం. నీ పాటలే పాడుతాం, జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!" అంటూ తారాస్థాయిలోకి ఆమె కంఠధ్వని తరంగాలు ఎగసినప్పుడు శ్రోతల హృదయాలను అనిర్వచనీయమైన ఆనందం, ఆవేశం ముప్పిరిగొనేవి.

'కరుణశ్రీ' పుష్పవిలాపానికి ఘంటసాల గొంతు కల్పించిన ప్రాచుర్యంవలె శ్రీ శంకరంబాడి సుందరాచారి రచించిన ఆ తెలుగు దేశభక్తిగేయం సూర్యకుమారి కంఠమాధుర్యంతో తెలుగుదేశం నలుదిక్కులకు వ్యాపించిందనడం అతిశయోక్తి కాదు.

అలాగే "మ్రోయింపు జయభేరి, వ్రాయింపుము నగారా!" అన్న ఆమె మరొక పాట ఆనాడు దేశభక్తులను ఉర్రూతలూగించేది.

ఇక ఆమె గానం చేసిన "ఎత్తవోయి నీ జయ జెండా జయ జెండా!" అన్న గేయంలో "జయ జెండా" అన్నచోట ఆమె కవ్విస్తూ పలికే ఒత్తులు శ్రోతలను ఇంకా భావోద్వేగపు ఎత్తులకు తీసుకు వెళ్ళేవి.

ఆమె పాడిన "ఓ మహాత్మా! ఓ మహర్షీ!" లోని సాహిత్యంతో పాటు ఆమె ఆ పాటను పాడిన తీరు శ్రోతలలో ఆలోచనను రేకెత్తించేది.

ఆమె దేశభక్తి గీతాలనే కాదు. ఆనాడు కొన్ని జాతీయభావ ప్రేరితమైన పద్యాలను కూడా గానం చేసింది. వాటిలో "అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వవిద్యాలయములను స్థాపించునాడు" అన్న ఆమె పద్యం తెలుగువారి చెవులలో ఝంగున మ్రోగేది: ప్రాచీనాంధ్ర వైభవం కళ్ళకు కట్టినట్టు కనిపించేది.

ఆమెలోని సంగీతశాస్త్ర పాండిత్యం కంటె ఒక విధమైన విచిత్ర నాదంతో ఝంగుమనిపించే ఆమె గొంతే శ్రోతను ఆకట్టుకునేది. రేడియోలో వచ్చినా, రికార్డు వేసినా, ఆమె గొంతు-ఎంత దూరంనుంచి విన్నా-శ్రోత తాను ఏమి ఆలోచిస్తున్నా, ఏమి చేస్తున్నా తక్కున ఆపి, అటువైపు చెవులు రిక్కించేవాడు; ఆ గొంతు వినగానే పులకించేవాడు.

శంఖాన్ని పోలిన ఆ మధురమైన, అందమైన కంఠంలో ఏ సాహిత్యం పలికినా, అది శ్రోతలకు తియ్యని తీర్థంగా వెలువడేది. అందువల్లనే, సంగీతశాస్త్ర వేత్తలు ఆమె సంగీత వైదుష్యం కంటె ఆమె కంఠ మాధుర్యానికే ప్రాధాన్య మిచ్చేవారు.

శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి దేశభక్తి గేయాలనే కాక, జానపద, తదితర గేయాలను గానంచేయకపోలేదు. అయితే, ఆమె దేశభక్తి గేయాలు ప్రజల హృదయాలలో చొచ్చుకుపోయినంతగా ఆమె ఇతర గేయాలు ఆకర్షించలేదని చెప్పాలి.

సూర్యకుమారి తన సంగీతాన్ని రికార్డులతోనే సరిపెట్టలేదు. ఆమె "రైతుబిడ్డ", "కృష్ణ ప్రేమ", "మరదలు పెళ్ళి" వంటి కొన్ని చలన చిత్రాలలో కూడా నటించింది! ముఖ్యంగా "కృష్ణ ప్రేమ"లో నారదుడుగా ఆమె పాడిన "నీ మహిమ లెన్న తరమా" వంటి పాటల కోసమే జనం ఆమె చలన చిత్రాన్ని చూచారంటే, అతిశయోక్తి లేదు. "మరదలు పెళ్ళి"లో ఆమె నటించడం ఆమె అభిమానులకు అసంతృప్తి కలిగించిందని చెప్పాలి.

కేవలం కొన్ని దేశభక్తిగేయాలను పాడినంత మాత్రాన ఆమె ఆనాటి సంగీత ప్రియులను, దేశభక్తులను అంతగా ప్రభావితులను చేస్తుందా? అన్న సందేహం ఈ తరంవారికి కలగవచ్చు.

కాని, ఆ రోజులలో "ఆంధ్ర కేసరి" టంగుటూరి ప్రకాశంగారి సభలలో ఆయన ఉపన్యాసంతోపాటు ఆమె ప్రార్థనా గేయాలు కూడా ప్రేక్షకులకు పెద్ద ఆకర్షణ అని చెప్పాలి.

శ్రీమతి సూర్యకుమారి ప్రకాశంగారి పెద్ద తమ్ముడు శ్రీరాములుగారి కుమార్తె. శ్రీరాములుగారు రాజమండ్రిలో ఆరోజులలో ప్రముఖ న్యాయవాది. పెదతండ్రి ప్రకాశంగారి అందంతోపాటు ఆయన మేలి బంగారు ఛాయ కూడా ఆమెకు లభించాయి. ప్రకాశంగారు కూడా చిన్నప్పుడు ఆడవేషాలు వేసేవారు; శ్రావ్యంగా పాడేవారు. "గయోపాఖ్యానం" నాటకంలో చిత్రలేఖగాను, భీముడుగాను నటించేవారు. శ్రీమతి సూర్యకుమారి తండ్రి శ్రీరాములుగారు కూడా నాటకాలలో నటించేవారు. "ఆంధ్రకేసరి", "కరుణామయుడు" చిత్ర నిర్మాత విజయచందర్ ఆమె అక్క కుమారుడు.

ఆ రోజులలో "ఆంధ్రకేసరి"కి కార్యదర్శిగా పనిచేసిన సందర్భంగా ఆమెను తరుచుగా కలుసుకుంటూ వుండేవాడిని.

1953 అక్టోబర్ 1న కర్నూలులో ఆంధ్ర రాష్ట్రావతరణోత్సవాలు నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో జరిగినప్పుడు "వందేమాతరం", "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" ప్రార్థన గేయాలను శ్రావ్యంగా గానం చేసింది ఆమె.

1960 దశకం మధ్యలో ఆమె భారత దేశం నుంచి బ్రిటన్ వెళ్ళి, లండన్‌లో భారతీయ సంగీతం, నాట్యాల ప్రచారానికి, వాటిలో శిక్షణకు ఒక కళాశాల నెలకొల్పి నిర్వహిస్తున్నది.

"ఆంధ్ర కళా ప్రాభవమ్మొలికించి, తీయగా పాడిన ఈ కోయిలమ్మ" ఇప్పుడు యూరప్‌లోని పెక్కు దేశాలలోను, అమెరికాలోను భారతీయ కళాప్రాభవ ప్రచారంచేస్తున్నది.

ఈ అనధికార భారతీయ కళా రాయబారిణికి 'రాజా-లక్ష్మి అవార్డు' ప్రదానం చేయడం ఆ అవార్డు ప్రదాతలు తమను తాము గౌరవించుకోవడమే. నిజానికి ఈ గౌరవం ఆమెకు ఎప్పుడో లభించి వుండవలసింది.

"బెటర్ లేట్ దాన్ నెవర్". ఇది నిస్సందేహంగా తెలుగు కళా, సాంస్కృతిక ప్రియులందరు ఏకగ్రీవంగా హర్షించే ఉత్తమ నిర్ణయం.

తుర్లపాటి కుటుంబరావు

"ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక"... సి.నా.రె.

# హంసధ్వని

వి.ఎ.కె. రంగారావు

"టి. సూర్యకుమారి యెవరు?"

"టంగుటూరి ప్రకాశంగారి సోదరుని కుమార్తె."

"ప్రకాశంగారా! ఆయనెవరో!"

ఇలా సాగవచ్చు, యీ నాటి చిరుత ప్రాయపు ప్రశ్నలు.

వీరి సాంస్కృతిక, రాజకీయావగాహనలను దుయ్యబట్టడం కన్న వారి జ్ఞాపకాలు చిరస్థాయిగా వుండటానికి వారివి ప్రత్యక్షంగాయెరిగిన మనం 'ఏం చేశా'మని ప్రశ్నించుకోవడం మేలు. కనీసం ప్రకాశంగారి పేరొక జిల్లాకు పెట్టుకొన్నాము. సూర్యకుమారికేం చేశాం?

"కొన్నేళ్ల క్రితం ప్రపంచ మహాసభల సమయంలో హైదరాబాదులో 'పబ్లిగ్గా' దండ వేయలేదా?"

వేశాము. కాని దానివలన ఆమెకు జరిగిందీ, మనకొరిగిందీ యేమున్నది!

ముందు చూపువలనో, పైకాపువలనో, ఆర్థికంగా హాయిగావున్న కళాకారులను సన్మానించడానికి ఒకే ఒక మార్గం–వారి కళలు నిత్యం ప్రజల కందుబాటులో వుంచడం. మల్లాది రామకృష్ణశాస్త్రిగారికేనాడూ సన్మాన సభ జరుగలేదు. పోగా నాలాంటి వారికీ జరిగింది. దీనికి, 'కలికి నా వగపేటికి చల్లచిందినన్' అని సరిపెట్టుకోగలను. కాని, తెలుగు నుడికారం సంపు సొంపులు, హొయల లయలు, రచనకు వినూత్నదీప్తి నందించే వారి విరామ చిహ్నాల ప్రయోగం నేటి చదువరులూ, రచయితలూ తెలుసుకోవడం యెంతో అవసరమైనప్పుడు, వారి కథల సంపుటాలు, సినిమా పాటల సంకలనాలు అచ్చులో లేకపోవడం తెలుగు వారి దురదృష్టమని దుఃఖించకుండా వుండలేను.

ఈ సంవత్సరం రాజా-లక్ష్మీ ఫౌండేషన్ అవార్డు టి. సూర్యకుమారి కిస్తున్నారన్న విషయం తెలిసి ఆనందించని వారుండరు. నా తరంలో వారిలో ఆంధ్రదేశంలో నలభైయేళ్ల క్రితం(1939-1952) జాతీయ గీతాల గాయకిగా, ఉత్తమ సంగీత, సాహిత్యాల కలయికలైన యెన్నో గ్రామఫోన్ రికార్డుల నాయికిగా, అరుదుగా తెరపై కనిపించి కమ్మని పాటలు వినిపించే నటిగా ఆమెకున్న ఊరూ, పేరూ, ప్రతిష్ఠ యీ నాటివారికర్థం కాకపోవచ్చు.

కురు వృద్ధుల రాజకీయ సభలకు జనాన్ని ఆకర్షించడానికి సూర్యకుమారిచే పాటలు పాడించేవారు. నేటి సినిమాల్లో కామెడీ కష్టయుద్ధాలు కుక్కుతున్నట్లు, నాయకుని చెల్లెలుగానో, నాయకి ఆత్మసఖిగానో నపుంసక నారదునిగానో, రొమాన్సు అంటీ ముట్టని ఆంటీసెప్టిక్ పాత్రగానో సూర్యకుమారిని పాటలతో సహా జొప్పించేవారు. ఆ పాటలకోసం ప్రజలు తెగబడేవారు.

ఇక రికార్డులపై ఆమె పాడిన ప్రైవేటు పాటలు లలిత సంగీతప్రియులు యావజ్జీవితం మరువలేని స్వరాల పూదోటలు.

ఆమె అంత గొప్పగాయకురాలా అంటే, ఆనాడు అలాగే అనుకొనే వాళ్లం. ఈనాడు నిశితమూ, నిష్పాక్షికమూ అయిన విమర్శనా దృష్టితో ఆ పాటలు తిరిగి వింటే నాటి దృక్పథం కొంత మారుతుంది. తప్పదు.

పి. రామచంద్ర తమాషా పాటలు, ఎం. ఎస్. సుబ్బులక్ష్మి భజనలు, ఆర్. బాలసరస్వతి ప్రేమగీతాలు, ఎస్. రాజేశ్వరరావు భావగీతాలు పాడినప్పుడు చెంద్రె చెందించే తాదాత్మ్యం సూర్యకుమారి జాతీయ గీతాలలోనే నేడు గమనించగలం.

'మా తెలుగు తల్లికి మల్లెపూదండా' సూర్యకుమారి పాటకే కాదు, శంకరంబాడి సుందరాచారి రచనకే కాదు, పేరెరుగరాని సంగీతకర్త వరసకూ అజరామరత్వం ప్రసాదించింది. ముప్ఫై అయిదేళ్ల తరువాత క్రిందటేదో ముందటేదో ఏ వి ఎం. మ్యూజిక్ వారికి పెండ్యాల,సుశీల చేత పాట పాడించినప్పుడూ తెలివిగా అదే వరసను సర్దుబాటు చేశారు.

ఇదే కాదు 'మాదీ స్వతంత్ర దేశం' 'మ్రోయింపు జయభేరి' (రజని/రజని) 'ఎత్తవోయి నీ జయ జెండా'(రాయప్రోలు/రజని). 'ఈనాదేవది హేనవతేదీ'(రాయసం/రజని). నాకత్యంత ప్రీతిపాత్రమైన 'ఓహోహో స్వాతంత్ర్యదేవి' (శ్రీశ్రీ/రజని) 'ముక్కోటికంఠాలు'(రజని/రజని) వింటుంటే దేశభక్తి ఆమె ప్రతి రక్తకణానికీ ప్రాణవాయువుతో సమానమని, నరనరానా జాతీయవాదం ఆమెలో జీర్ణించుకుపోయిందని శ్రోతలిట్టే గ్రహించగలరు. ఆ సుగుణాలు కొంతయినా శ్రోతలకూ సోకగలవు.

దాదాపు ముప్ఫై సంవత్సరాల క్రిందట మా పెదనాన్న గారింటిలో పెళ్లి కచేరీ చేస్తూ అకారున నిలుచుని 'మాదీ స్వతంత్రదేశం' యెత్తుకొనగా హాలులో

## టి. సూర్యకుమారి



మనుషులంతా మాటామంతీ మాని ప్రతికరణశోధితమైన ఆ కనక కంఠానికి ముగ్ధులై వినమ్రులై లేచి నిలబడ్డారు. ఆ కంచు మ్రోతకు తలలు వంచారు. వారందరూ జాతీయవాదులూ కారు. జాతీయవాదం జనంలో విజృంభించిన తరుణమూ అది కాదు. ఆమె కంఠంలో తాదాత్మ్యం వాళ్లనలా ఊపింది. లేపింది.

జాతీయ గీతాలే కాదు, సూర్యకుమారి భావగీతాలూ, ప్రేమ గీతాలూ, గోపికా భావ గీతాలూ, అష్టపదులూ, పద్యాలూ, చివరి జానపద గీతాలూ రికార్డులపై పాడింది.

జానపద గేయాలానాడే భాసించలేదు. ఎంత యెర్రమట్టి పులిమితే మాత్రం ముత్యం కంకరగా మారుతుందా! 'రావోయి చిన్నవాడా' 'ప్రభువుగారికి దణ్ణంపెట్టు' (అడవి బాపిరాజు/ టి. సూర్యకుమారి) వింటుంటే, జానపదాలు పాడుకొనే పల్లె జనులకూ తిరగదోడే వింజమూరి సీతాఅనసూయలకూ మాత్రమే సొత్తన్నమాట తేలింది.

ఇతరుల సంగతేమో కాని నేను విన్న మొదటి జాతీయ గీతం సూర్యకుమారి 'కాంగ్రెసు జెండా'. రచనా సంగీతమూ యెవరివో తెలియదు. ఈ వివరాలు గ్రామఫోను కుంపిణీ వారు స్వాహాచేసేవారు(ఈ నాటికీ కొన్నివివరాలు భోంచేస్తున్నారనుకోండి; అది వేరే సంగతి. నానోటికివచ్చిన మొదటి రామదాసుకీర్తనా సూర్యకుమారిదే. 'క్రూరకర్మము'లని మొదలయే 'ఏ తీరుగ నను'(దేవత).నా మనసుకి వచ్చిన మొదటి అష్టపదీ ఆమెదే. 'ధీరసమీరే'(మంగళంపల్లి జగన్నాధరావు వరస). ఇక పాట వింటే కళ్లు చెమర్చుతాయన్న విషయం,యేదో తెలియని బాధతో,నాకు మొదటతెలిపింది తను పాడిన 'లేవనైనా లేవలేదే' తోనే (దేవులపల్లి/రజని) ఆ రోజుల్లో నా పరిమిత పరిజ్ఞానంతో యిది రాధ కృష్ణుని గురించి పాడిన పాటనుకోవడమూ గుర్తే. తరువాత తెలిసింది సిద్ధార్థుడర్ధరాత్రిని తనను వదలిపోగా యశోధర విలపించిన తీరదని.

మహాత్మాగాంధీ హత్యానంతరం యెందరో కళాకారులు యెన్నో భాషలలో ఆ మహాత్ముని మహాత్మ్యాంగురించి పాడిన పాట యేడ్పించిన మాట నిజమేగాని సూర్యకుమారి పాడిన రెండు పాటలు 'ఓ మహాత్మా ఓ మహర్షీ' (శ్రీశ్రీ / రజని) 'ఇదిగో తా' (రజని / రజని) నన్ను కదిలించినట్లు, యేదో వేదతో కలవరపరిచినట్లు, మన స్వతంత్ర భారత మెంతటి మహా మహుల త్యాగఫలమో తెలియచేసినట్లు మరే పాటా చేయలేదు. (ప్రదీప్, సి. రామచంద్ర కలిపిన 'ఏ మేరే వతన్ కి లోగో' రెండు దశాబ్దాల తరువాత ఆ అంతస్తును మళ్ళీ అందుకొన్నది).

'ఒంటిగా వుయ్యాలలూగితివా'( / ). 'అమరావతీ పట్టణమున' (రాయప్రోలు / )

చక్కని పాటలే. పద్యాలే. అవి విన్నప్పుడు సాహిత్య ప్రభావం వలన హృదయం సమ్మోహితం కావచ్చు. కాని పాడటం నిరూపించే విషయం ఒక్కటే. చక్కని కంఠంగల అమ్మాయి చక్కగా నేర్చి శ్రావ్యంగా పాడుతుందనే. అంతకు మించిన సంపద మనకి నాడీ పాటలలో గోచరించదు.

ఆ రోజుల్లోనే సూర్యకుమారి ముక్కుతో పాడుతుందనే ఒక విమర్శవుండేది. నిజమే. ఆ లోపాన్ని శస్త్రచికిత్సతోనివారించుకున్న తరువాత తొలినాటి మాధుర్యం లోపించిందనీ వాడుక వుండేది. ఇదే విసురు ఆమె శాస్త్రీయ సంగీతం అభ్యసించిన తరువాత చేసిన కచేరీల గురించీ యిచ్చిన ఒక కర్ణాటక సంగీతపు రికార్డు ('మంధరధర- తోడి.) గురించీ విసిరారు. (చిన్నప్పటిది శ్రుతమో సహజమో అయిన పాండిత్యమట!)

కంఠంలో యీ మార్పు స్పష్టంగా తెలుస్తుంది. 'స్వప్నజగతిలో ఛాయావీణ' 'చిన్నదోయి నా హృదయ నావ' (రజని/రజని) పాటలలో. మాధుర్యం తగ్గిందా. ముగ్గిందా? ఏమో చెప్పలేను. వెన్నెల ముదరెక్కితే, జాము మిగులపండితే ఆ రంగూ వాసనా కొందరికి వెగటైతే నాకుమాత్రం తగని పిచ్చి. ఈ రెండు పాటలూ యింకా కొత్తగా వుంటాయి నాకు. కొంత కారణం రజని రచన మరి కొంత కారణం, రజని వరస, సూర్యకుమారి కంఠాన ఆనాడు అరముగ్గిన ప్రౌఢ సౌందర్యమూ ఒక కారణమే.

ఆ తరువాత రికార్డులపై నాలుగు పాటలు వచ్చినా అవి అంతగా రాణించలేదు. కొత్త గొంతుల కలవాటుపడ్డ ప్రజలు సూర్యకుమారే కావాలి అని పట్టుపట్టనూ లేదు.

రికార్డులపై తాను పాడిన నలభై యాభై ప్రైవేటు పాటలలో యేనాటికైనా నిలిచే వారమే అనేవి కనీసం పాతికవుంటాయి. ఇందులో యే ఒక్కటీ యీనాడు రికార్డులపై లభ్యంకావటం లేదంటే మనం చేయవలసింది కేవలం బజారు ధ్యాసలోనే నిమగ్నమైన గ్రామఫోను కంపెనీని నిందించడం కాదు; రాజా లక్ష్మీ ఫౌండేషన్ వంటి వ్యవస్థలనూ వదాన్యులైన వ్యక్తులనూ తిరిగి మాకా పాటలు వినే భాగ్యం కల్గజేయండని అర్థించడం.

రాజా-లక్ష్మీ అవార్డామెకివ్వండి. ఆమెను అమెరికా పంపండి. అక్కడ ఆదరించండి. వీటన్నిటికీ ఆమె అన్ని విధాలా తగినదే. కాని ప్రజలకు మిగిలేదేమిటట? ఈ సందర్భంలో ఆ సభకు పిలవబడినవారికి మూడు గంటల పరస్పర ప్రశంసా ప్రసంగ శ్రవణం. పిలచినవారికి పేరు, తమరి దిన, వార, మాస పత్రికలలో మూస వ్యాసాలు, మాస్ ఫొటోలూ.

ఉద్గ్రంథాలు అచ్చుకానివీ, అచ్చై యేనాడో చెల్లిపోయినవీ వుంటే వాటినచ్చు తిరిగివేయించే వారున్నారు. శిల్పాలు, కుడ్య చిత్రాలు, చారిత్రక ప్రాధాన్యత కల్గిన కట్టడాలు చెడితే, చెదిరితే, పడితే సరిదిద్దటానికి పురావస్తు శాఖవుంది. దేవాలయాలు పాడుబడితే, పూజాది కార్యక్రమాలు పూజ్యమైతే, పీఠాధిపతులూ, మఠాధిపతులూ పునరుద్ధరణకు సలహాలతో, సంరంభాలతో ముందుకు వస్తారు. పూడిపోయిన బావులూ ఎండిపోయిన చెరువులూ, బాంకు ఋణాల మంజూరుతో, వ్యవసాయ శాఖాధిపతుల కటాక్షంతో తిరిగి లోతవగలవు, కట్టలు వేయించుకోగలవు.

కాని ముప్ఫై నలభై సంవత్సరాల క్రితం తమ గాత్ర మాధుర్యంతో ఆంధ్ర ప్రజానీకాన్ని పులకింపజేసిన కంఠాలెన్నో వున్నవి సూర్యకుమారి వంటివే. ఆ రికార్డులు, ఆ పాటల పునరుద్ధరించే నాధుడేడీ! ఆ అకళంక చంద్రరశ్మి తిరిగి మన మెద

ఋష్యశృంగం పూరించండి! దేశాన్ని సంగీతశ్యామలం గావించండి!!

About Religion

Pt Venkata N Kanumalla, Ph.D.

## WHO AM I ?

(This is a second of a series of articles to be published about Hindu religion. The basic idea is to inform our younger generation something about our religion and philosophy....Ed)

Who am I ? I am 'Venkat'. Who is this Venkat ? Is it this body that we call as Venkat ? If so, you have not got the right meaning of this body. This body is called, in Sanskrit*. as 'Deham' or 'Sariram'. Deham is one which will be burnt and Sariram is the one which perishes. If that Venkat is this body only and if all my relatives (parents, wife and children, etc.) and friends are treating me like that, then shy should they feel sorry when I die ? If it is the body Venkat that they are loving and respecting all these years, then why should they cremate my dead body ? If it is the body Venkat that they have loved, the body is still there after my death and why cann't they keep it; and keep on loving it, and respecting it ? No, they wouldn't do that. Why ? Becasue, we all know this Venkat is not this body.

Then Who Am I ?

I am a spiritual soul. At the time of death, that soul is discarding this body and is entering a new body, as we discard old clothes and put on new ones. As the soul in this body continually passes from childhood to youth, to middle age, and then to old age, it passes into another body, at the time of death. At the time of death, it is the physical body that dies but not the SOUL.For the soul, there is neither birth nor death. He is ever-existing. He is Primeval.

That spirit (soul) can not be cut into pieces by sword, nor can fire burn him, nor can become wet by water nor get withered nor get dried, by the wind. In spite of all physical adverseries, he is everlasting, all prevailing, unchangable, immovable, and always the same and primeval. The Soul is invisible, indestructable, inoonceivable, immutable and unchangable

For anything that is born, death is certain, and for all that are dead, birth is again certain. These births and deaths are only to the physical body, but not to the spirit (soul) who is embodied. Some people observe the soul as amazing, some others describe him as splendid, some others hear of him as wonderful, and some others can not understand him at all !

For so long, we have forgotten that we are not these bodies, but the spirit souls. We have taken so much care of these bodies and have completely forgotten to take care of these embodied souls, like the caretakers of a zoo, where they have polished the cages daily and never bothered to take care of the animals inside the cages. The proper care that we can take for the embodied souls is to liberate the souls from the cycles of birth and death. Let us take our souls to that Eternal Kingdom of God. Having gone there, ther is no return to this world filled with misery. How can we do that ? .....

Very Simple. Just chant the name of the Lord, which is more powerful than the Lord Himself ! Who is that Lord that can deliver us from the cycle of birth and death, by simply chanting His name ? He is Lord Narayana. He is also called Rama, Krishna, Narasimha, Vishnu, Hari, and so on (as mentioned in previous artcle). He is having thousands of names as given in the Vishnu Sahasra Nama. Let us chant the name of Narayana and get liberation !

## నీతి శాస్త్రము

శ్లో॥ పుస్తకం వనితావిత్తం పరహస్తం గతంగతం ।
అథవా పునరాయాతం జీర్ణం భ్రష్టాచ ఖండశః ॥

తా. పుస్తకము వనిత ధనము ఒకరిచేతికి పోయిన పోయినదియే యగును, ఒకవేళ తిరుగా వచ్చినను పుస్తకము జీర్ణమై వచ్చును, వనిత భ్రష్టురాలై వచ్చును, ధనము కొంచముగా వచ్చును.

శ్లో॥ భార్యావియోగస్సు జనాపవాదః ।
ఋణస్య శేషః కుజనస్య సేవా ।
దారిద్ర్యకాలే ప్రియదర్శనంచ ।
వినాగ్ని నాంపచ దహంతికాయమ్ ॥

తా. భార్యావియోగము, జనులచే అపవాదమును ఋణశేషము, చెడ్డవానివద్ద కొలువును, దారిద్ర్యకాలమందు స్నేహితులు వచ్చుటయు నీయైదును శరీరమందు నిప్పులేకయే దహించును.

# దీపురు పుల్ల

—కె. ప్రభాకరదేవ్

"డిఎస్పీ యింట్లో దొంగతనమా?!" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు చిరంజీవి. భారంగా నిట్టూర్చాడు సుధాకర్.

"అవున్నా చిరంజీవి! నా యింట్లోనే దొంగతనం జరిగిందంటే ఏమనుకోవాలి? అందులోనూ ఈ దొంగతనం పట్టపగలు జరిగింది. ఆ దొంగ కూడా యింటి తలుపుల్ని బ్రద్దలుకొట్టో, మనుషుల్ని బెదిరించో ఈ చోరీ జరపలేదు. మా యింట్లోని వాళ్ళే ఎవరో ఒకరు ఈ దౌర్భాగ్యపు పనికి పూనుకుని వుంటారని నా అంచనా" అన్నాడు సుధాకర్ విచార వదనంతో.

"రిపోర్టు యివ్వలేకపోయావా?" ప్రశ్నించాడు చిరంజీవి. ఆ ప్రశ్నకు నిస్సహాయంగా చూశాడు సుధాకర్.

"ఎవరిమీద రిపోర్టు యివ్వమంటావు? రిపోర్టు యిస్తే ఈ యింటి పరువును నేనే నలుగురిలో నట్టేట్లో ముంచెత్తినట్లుగా అవుతుంది."

తల పంకించాడు చిరంజీవి.

చిరంజీవి కూడా పోలీసు డిపార్టుమెంటులోనే పనిచేస్తున్నాడు. పైగా సుధాకర్ కన్నా పెద్ద హోదాలో సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్‌గా పని చేస్తున్నాడు. సుధాకర్, చిరంజీవి బాల్యస్నేహితులు ఇద్దరూ ఒకేసారి సబ్-ఇన్స్పెక్టర్లుగా వుద్యోగాలలో చేరారు. అయితే, చిరంజీవి తన తెలివి తేటలతో అంచెలంచెలుగా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ హోదాకు ఎదగ గలిగాడు. సుధాకర్ 'డియస్పి'గా మారగలిగాడు. వాళ్ళిద్దరి మధ్యనగల హోదాల వ్యత్యాసాలు వారి స్నేహానికి ఎటువంటి విఘాతాన్ని కలిగించలేదు.

ఎటువంటి సంక్లిష్టమైన కేసునైనా తన తెలివితేటలతో పరిష్కరించగలడన్న నమ్మకం పోలీసు డిపార్టుమెంటులో చిరంజీవికి పుష్కలంగా వుంది.

"నువ్వు చెప్పింది కూడా నిజమే సుధాకర్! మన యింట్లో పట్ట పగలు జరిగిన దొంగతనం గురించి రిపోర్ట్ యిస్తే మన డిపార్టుమెంటుకే తలవంపు అంతేగాదు. ఇంటి దొంగను రచ్చకెక్కిస్తే మన యింటి పరువును మనమే తీసుకున్నట్టుగా అవుతుంది. పోనీ మీ యింట్లో పని చేస్తున్న నాగరత్నంమీద నీకు ఏమైనా అనుమానం వుందా?" అడిగాడు చిరంజీవి

"ఊహూఁ నాగరత్నం చాలా సిన్సియర్. నాలుగు సంవత్సరాల నుండి పని చేస్తుంది" జవాబు చెప్పాడు సుధాకర్.

తల పంకించాడు. చిరంజీవి. జేబులో నుంచి స్పెన్సర్ చుట్టనుతీసి వెలిగించాడు. కొదిసేపు మౌనం వాళ్ళిద్దరిమధ్య భారంగా దొర్లిపోయింది.

"ఈ సమస్యను నువ్వే పరిష్కరించాలనే నిన్ను అర్జంటుగా రమ్మనమని ఫోన్ చేశాను. ఈ యింటి పరువు బజారుకెక్కకుండా నువ్వే చూడాలి" ప్రాధేయపూర్వకంగా అన్నాడు సుధాకర్.

సుధాకర్ ఇంట్లో సభ్యుల సంఖ్య ఏమంత పెద్దది కూడాకాదు. పనివాళ్ళతో సహా కలుపుకుంటే ఆ యింట్లో వుంటున్నది అయిదుగురే. సుధాకర్, సుధాకర్ భార్య జయలక్ష్మి. కొడుకు మోహన్. కూతురు రాజేశ్వరి. వంటమనిషి నాగరత్నం. తోటమాలి వీరన్న. తోటమాలి సాయంకాలం వచ్చి మొక్కలకు నీరుపోసి, గార్డెన్‌ను శుభ్రపరచి వెళ్ళిపోతాడు. ఇంట్లో చోరీ జరిగిన సమయం ఉదయం పూట కావటంవలన తోటమాలిని అనుమానించడానికి ఆస్కారం లేదు.

అయితే ఆ బంగారు గొలుసును ఇంట్లో వున్న అయిదుగురు వ్యక్తులలో ఒకరు తీశారన్నది ఖాయం!

తీవ్రంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు చిరంజీవి

ఆ ఇంట్లోగల వారంతా వున్నత విద్యావంతులే. చివరకు వంటమనిషి నాగరత్నం కూడా హోమ్ సైన్సులో సర్టిఫికేట్ పొందిన వ్యక్తి.

"సుధాకర్! మీ యింట్లో వాళ్ళందరిని మొదట కొన్ని ప్రశ్నలడగాలి. ముందుగా మీ అమ్మాయి రాజేశ్వరిని పిలు." అన్నాడు.

సరేనని చెప్పి. రాజేశ్వరిని పిలిచాడు సుధాకర్.

"నమస్తే అంకుల్!" అంటూ వచ్చింది రాజేశ్వరి ఆమె ఎమ్మే ఫైనలియర్ చదువుతూంది. కుందనపు బొమ్మలాగ వుంటుంది.

"డ్రెస్సింగ్ టేబుల్ సొరుగులో నువ్వు గొలుసును ఎందుకు వుంచావు?" ప్రశ్నించాడు.

"అసలు ఆగొలుసు ఎప్పుడూ నామెడలో నుంచి తీసే అలవాటులేదు అంకుల్ ఉదయం ఆ గొలుసు హుక్ విరిగిపోతే డ్రెస్సింగ్ టేబుల్ సొరుగులో వుంచి బాత్‌రూంలోకి వెళ్ళాను. డాడీతో చెప్పి హుక్‌ను ఎవరి చేతనైనా అతికించడానికి గాను పంపిందా మనుకున్నాను. డాడీ రాగానే గొలుసు కోసం సొరుగులో చూస్తే కనిపించలేదు." వివరంగా చెప్పింది రాజేశ్వరి.

చిరంజీవి ఆమె వైపు సాలోచనగా చూస్తూ

"చూడమ్మా రాజేశ్వరీ! నువ్వు గొలుసు ఆ సొరుగులోనే వుంచావా? లేక పొరపాటుగా యింకెక్కడైనా వుంచావా?"

"నో అంకుల్! ఆ సొరుగులోనే వుంచాను" అంది దృఢస్వరంతో.

"సరే. ఇక నువ్వెళ్ళు." అన్నాడు చిరంజీవి.

రాజేశ్వరి ఆ గదిలో నుంచి వెళ్ళిపోయింది.

గదిలో సుధాకర్, చిరంజీవి యిద్దరే మిగిలారు. అది సుధాకర్ గది. ఎయిర్ కండిషన్డ్ చెయ్యబడింది. రాజేశ్వరి వెళ్ళిన తరువాత కొద్దిసేపు చిరంజీవి ఏం మాట్లాడకుండా స్పెన్సర్ చుట్టను కాల్చడంలో నిమగ్నుడయ్యాడు.

చుట్ట కాల్చడం పూర్తయిన పిమ్మట దానిని యాష్‌ట్రేలో పడేసి సుధాకర్ వైపు చూశాడు చిరంజీవి.

"సుధాకర్ నిన్నో ప్రశ్న అడుగుతాను. దయచేసి అలా అడిగినందుకు నువ్వు మనసులో ఏం బాధపడకూడదు. నేర పరిశోధనలో యిది కూడా ఒక భాగంగానే భావించు" అన్నాడు.

అంగీకార సూచకంగా తల వూపాడు సుధాకర్.

"మీ అమ్మాయి బాగా ఖర్చుచేస్తుంటుందా?"

"ఊహూఁ. చాలా పొదుపు. నేను నెలనెలా మా అమ్మాయికి నూరు రూపాయలు పాకెట్‌మనీ క్రింద యిస్తుంటాను. అందులో సగంకూడా ఖర్చుచెయ్యదు."

"సరే బాయ్ ఫ్రెండ్స్ ఎవరైనా వున్నారా?"

చిరంజీవి అడిగిన ఈ ప్రశ్నకు సుధాకర్ ముఖం జేవురించింది. తనను తాను కంట్రోల్ చేసుకుంటూ—

"మా ఇంటి విషయాలన్నీ నీకుతెలుసు. మా అమ్మాయికి బాయ్ ఫ్రెండ్సంటూ ఎవరూ లేరు. కాని, యూనివర్సిటీలో రవికుమార్‌ను ప్రేమిస్తున్నట్టు, అతడ్నే పెళ్ళి చేసుకుంటానని మంకుపట్టుపట్టి కూర్చున్న సంగతి నీకు యిదివరకే చెప్పాను".

"అఫ్‌కోర్స్. మనిషి స్వతహాగా మంచివాడే కావచ్చును. కాని కొన్ని పరిస్థితులు మంచివాళ్ళను సైతం నేరస్తుల్ని గావిస్తుంటాయి. ఈ విషయాన్ని మనం విస్మరించరాదు." సీరియస్‌గా అన్నాడు చిరంజీవి.

అతడి మాటలతో ఏకీభవిస్తున్నట్లుగా మౌనం వహించాడు సుధాకర్

"మీ అబ్బాయి మోహన్ ఇంట్లో వున్నాడా?" మరో స్పెన్సర్ చుట్టను వెలిగించుకుని తాపీగా అడిగాడు చిరంజీవి.

"అందరూ ఇంట్లోనే వున్నారు."

"అందరూ ఒక్కసారే అక్కర్లేదుగాని మోహన్‌ను పిలు"

సుధాకర్ వెళ్ళి కొడుకును పిలుచుకు వచ్చాడు.

మోహన్ స్టయిల్‌గా గదిలోకి వచ్చాడు. అతడు ఎమ్.బి.బి.ఎస్. ఫైనలియర్ చదువుతున్నాడు. సుస్ఫురద్రూపి.

"గుడీవినింగ్ అంకుల్!" అని చిరంజీవిని విష్ చేశాడు

"గుడీవినింగ్" ముక్తసరిగా అన్నాడు చిరంజీవి.

మోహన్ చదువులోనే కాదు. మిగతా కొన్ని విషయాల్లో కూడా చాలా చురుకైనవాడే. రెండు మూడు సార్లు తన గర్ల్ ఫ్రెండ్స్‌తో సినిమాలకు వెళ్ళడం చిరంజీవి దృష్టిలో పడింది.

"మీ సిస్టర్ గొలుసు పోయింది. ఆ సంగతి నీకు తెలుసు కదూ?" సూటిగా మోహన్ కళ్ళలోనికి చూస్తూ అడిగాడు.

"యస్."

"ఆ గొలుసు ఎవరు తీశారో నీకేమైనా తెల్సా?"

ఆ ప్రశ్నకు మోహన్ మందహాసం చేశాడు.

"ఆ సంగతి నాకు తెలిసి వుంటే మా డాడీమిమ్మల్నెందుకు పిలిపిస్తారు అంకుల్" ఎదురు ప్రశ్న వేశాడు.

చిరంజీవి ముఖంలో రంగులు మారాయి.

"పోనీ. నీకు ఎవరిమీదనైనా అనుమానం వుందా?"

"ఈ యింట్లో ఎవర్నని అనుమానించగలం? నాకు మాత్రం ఎవరిమీద అనుమానం లేదు."

"అయితే, గొలుసు ఎలాగ మాయమయిందంటావ్?"

"ఆ విషయం తేల్చవలసింది మెడికల్ స్టూడెంట్ కాదు. మీ డిపార్టుమెంటు తేల్చాలి." నవ్వుతూ అన్నాడు మోహన్.

ఆ మాటలకు చిరంజీవి గంభీరంగా నిట్టూర్పువిడిచి "ఇక. నువ్వు వెళ్ళవచ్చు." అన్నాడు.

మోహన్ నిష్క్రమించాక, సుధాకర్ వైపు తిరిగి,

"మీ వాడు చాలా ఖర్చు చేస్తుంటాడు కదూ?" అని ప్రశ్నించాడు.

"ఊఁ. వంశోద్ధారకుడు కదా అని వీడికి నెల నెలా నూటయాభై రూపాయలు పాకెట్ మనీగా యిస్తుంటే. అది చాలక చెల్లెలు పొదుపు చేసుకుని దాచుకున్న డబ్బును కూడా 'కాకా'పట్టి లాగేస్తుంటాడు. దీనికితోడు నేనిచ్చిన పాకెట్‌మనీ అయిపోయిందంటూ అప్పుడప్పుడూ పాతిక, యాభై యిమ్మంటుంటాడు" కాస్తంత బాధగా కొడుకు గురించి చెప్పాడు సుధాకర్.

"మీ వాడికి గర్ల్‌ఫ్రెండ్స్ కూడా బాగానే వున్నట్లుంది" అన్నాడు చిరంజీవి. చిరునవ్వుతో.

"ఉన్నారు" ముభావంగా జవాబుచెప్పాడు సుధాకర్.

"మీ వంటమనిషి నాగరత్నం...." చిరంజీవి మాట పూర్తి చెయ్యకముందే "పిలవమంటావా?" అని అడిగాడు సుధాకర్.

"ఉహూఁ ఇప్పుడే అక్కర్లేదు. మీ వంటమనిషి నాగరత్నం సిన్సియర్ అనే విషయం నాకు తెలుసుగాని నేరస్తుడు మనకు పట్టుబడేంతవరకూ యీ యింట్లో అందరినీ అనుమానితులుగానే భావించి, ప్రశ్నించి, పరిశోధన జరపాలి" అంటూ కొద్దిసేపు ఆగి—

"నాగరత్నంఅవివాహిత- యవ్వనంలో వుంది. ఆమె ఎవరితోనైనా తిరగడంగాని, అక్రమ సంబంధాలు పెట్టుకోవడంగాని నువ్వు ఎప్పుడైనా గమనించావా?"

తల అడ్డంగా వూపాడు సుధాకర్.

"ఇంతవరకూ నా దృష్టికి అటువంటివేం రాలేదు. కాని, మాకు వుదయంపూట పాలు తెచ్చేవాడితో మాత్రం చనువుగా మాట్లాడటం చాలాసార్లు నేను గమనించాను"

"సరే. నాగరత్నంను పిలు." అన్నాడు చిరంజీవి.

నాగరత్నం వచ్చేక ఆమెను ఎక్కువగా ప్రశ్నించలేదు. "నీకు ఎవరిమీదనైనా అనుమానం వుందా?" అని మాత్రం ప్రశ్నించాడు. ఆమె తలను 'లేదు' అన్నట్లుగా ఊపింది.

"సరే. నువ్వెళ్ళి నీ పని చూసుకో" అని చెప్పి, సుధాకర్‌ను జయలక్ష్మిని పిలుచుకు రమ్మన్నాడు చిరంజీవి.

సుధాకర్ ఉలిక్కిపడ్డాడు.

"అంటే, నా మిసెస్ కూడా అనుమానితురాలేనా?"

"యస్. నేరస్తుడుదొరకాలంటే తప్పదు మరి."

మరింక చేసేదిలేక సుధాకర్ వెళ్ళి తన భార్యను పిలుచుకొచ్చాడు.

"నమస్కారం అన్నయ్యగారు. ఎన్నడూ జరగనిది ఈ రోజు జరిగింది. ఇంతవరకు

కనీసం ఈ ఇంట్లో ఏ చిన్న వస్తువూ పోలేదు." విచారవదనంతో సోఫాలో కూర్చుని అంది జయలక్ష్మి.

"మీకు ఎవరిమీదనైనా అనుమానంగా వుందా?" ప్రశ్నించాడు చిరంజీవి. లేదన్నట్లు చెప్పింది. మరింక ఆమెను ప్రశ్నించడానికి ఏం తోచకపోవడంతో "మీరిక వెళ్ళిపోవచ్చు...." అని చెప్పాడు చిరంజీవి.

"అందర్నీ ప్రశ్నించావు. నేనుమాత్రం మిగిలిపోయాను. నేరస్తుడు దొరికేంత వరకూ అందరూ అనుమానితులేగదా! నన్నూ ప్రశ్నించు...." చిన్నగా మందహాసం గావించాడు సుధాకర్.

"అనుమానం వున్నంత మాత్రాన నేరస్తుడి క్రింద లెక్క కాదు. గొలుసు ఈ యింట్లో పోయింది. ఇంట్లో వున్నది అయిదు మంది మాత్రమే. వీరిలో ఎవరో ఒకరు ఆ వస్తువును కాజేసి వుండాలి. ఆ వ్యక్తి దొరకాలంటే అందర్నీ ప్రశ్నించక తప్పదు. అలా ప్రశ్నించడం వలన నేరస్తుణ్ణి కనుగొనడానికి ఏదైనా ఆధారం దొరకవచ్చు. అనుమానం మీదనే యింట్లో వాళ్ళందర్నీ ప్రశ్నిస్తున్నానని ఎందుకనుకోవాలి? కేవలం అనుమానం వల్లనే కాకుండా ఏదైనా 'క్లూ' దొరకవచ్చుననే ఆశతో ప్రశ్నిస్తున్నానని ఎందుకనుకోకూడదూ?" చిరంజీవి ప్రశ్నకు సుధాకర్ జవాబు యివ్వలేదు.

సమస్య కాస్తంత జటిలంగా కనిపించింది చిరంజీవికి.

"ఇంట్లో దొంగను ఈశ్వరుడైనా పట్టలేడని చాలామంది అంటుంటారు గాని అది నిజం కాదని తాను నిరూపించాలి. నిరూపించి తీరాలి! లేకపోతే, ఎటువంటి కేసునైనా పరిష్కరించగల పోలీసాఫీసరుగా పేరు తెచ్చుకున్న తన పరువు ఏంకావాలి?

తీవ్రంగా ఆలోచించసాగేడు చిరంజీవి.

'ఈ కేసును చిరంజీవి ఎలాగ తేల్చగలుగుతాడో చూడాలి! తామిద్దరూ ఒకేసారి సబ్ యిన్స్పెక్టర్లుగా జాయినయినా ఇప్పుడు ఈ చిరంజీవి తనకన్నా పెద్ద హోదాలో వున్నాడు. గొలుసు సంగతి దేవుడెరుగును గాని, ముందు చిరంజీవి తెలివిగా నేరస్తుడ్ని పట్టుకోలేకపోతే, వాడి తెలివితేటలు ఏపాటివో వెల్లడవుతాయి' మనసులో అనుకున్నాడు సుధాకర్.

ఆలోచనల్లో నిమగ్నమైన చిరంజీవికి బుర్రలో ఏదో మెరుపు మెరిసినట్లు అయింది. టేబుల్ మీద వున్న ఫోనును దగ్గరకు లాక్కుని తన ఇంటికి ఫోన్ చేసి అటెండరును తమ ఇంట్లో అల్మారాలో గల నెంబర్ త్రీ అంకెగల సీసాను వెంటనే సుధాకర్ ఇంటికి తెమ్మనమని చెప్పాడు.

* * *

సుధాకర్ గదిలో ఆ యింట్లో గల సభ్యులందరూ సోఫాల్లో కూర్చున్నారు

అటెండరు తీసుకువచ్చిన సీసా టేబుల్ మీద వుంది. దానిలో సగానికిపైగా తెల్లని ద్రవం వుంది.

ఆ గదిలో వున్న అందరి దృష్టి ఆ సీసా మీదనే కేంద్రీకరింపబడి వుంది.

చిరంజీవి ఆ గదిలో వున్నవారందర్నీ ఒకసారి పరిశీలనగా చూసి, గొంతు సవరించుకున్నాడు.

"వైజ్ఞానికంగా ఈనాడు ప్రపంచం ఎంతో పురోగతిని సాధించింది. విద్యావంతులైన మీ అందరికీ ఈ విషయం తెలుసు. నేర పరిశోధనలో కూడా శాస్త్రీయ దృక్పథం ప్రముఖపాత్ర వహిస్తున్నది. నేనుయిప్పుడు తెప్పించిన సీసాలో గల ద్రవం మానవుని తెలివితేటలకు చిహ్నం. దీనివలన నేరస్తుల్ని కనుగొనడం చాలా తేలిక. గొలుసును ఈ యింట్లో గల వ్యక్తే దొంగిలించి వుండాలి. మరొకరు ఎవరో పై వ్యక్తి దొంగిలించడానికి అవకాశం లేదు. కనుక దయచేసి నేరం చేసిన వ్యక్తి ఎవరో ముందుకు వచ్చి తమ తప్పును అంగీకరించితే మంచిది. చేసిన తప్పును కప్పిపుచ్చుకోకుండా పశ్చాత్తాప హృదయంతో దానిని అంగీకరించడం జరిగితే నేను చాలా సంతోషిస్తాను" అన్నాడు.

ఎవరూ చిరంజీవి మాటలకు బదులు పలకలేదు. చిరంజీవి దీర్ఘంగా నిట్టూర్పు విడిచాడు.

"ఆల్‌రైట్ ఒక అరగంటలోపల నేరస్తుడు దొరికిపోతాడు" అని చెప్పి, అయిదు చీపురుపుల్లలు తెప్పించాడు. ఆ చీపురు పుల్లలను స్కేలుతో నాలుగు అంగుళాలు పొడవు వున్నట్లుగా కొలిచి విరిచాడు. సీసాలో గల ద్రవాన్ని యింట్లో గల వాళ్ళందరి అరచేతులకు దూదితో పాలిష్ చేసినట్లుగా వ్రాసాడు. ఆ తరువాత కట్ చేసివున్న నాలుగు అంగుళాల పొడవు గల చీపురుపుల్లలను సుధాకర్‌తో సహా అందరికి యిచ్చి వీటిని తీసుకుని మీ గదుల్లోకి వెళ్ళండి. పది నిముషాల తరువాత తిరిగి యిచ్చుటకు మీరందరూ ఆ చీపురుపుల్లలతో రావాలి. నేరస్తుడు తన తెలివితేటలతో ఒకవేళ కొత్త చీపురు పుల్లను సరిగ్గా నాలుగు అంగుళాలకు విరచి పట్టుకు రావాలని మాత్రం ప్రయత్నించకండి. ఒకవేళ అలా చేసినా నేరస్తుడు దొరకక మానడు. ఎందుచేతనంటే మీ అరచేతులకు రాసిన ద్రవం ఫలితంగా యిప్పటికే దాని ప్రభావం చూపిస్తూ వుంటుంది. నేరస్తుడు కొత్త చీపురు పుల్లను వుపయోగిస్తే ఆ తేడా తెలిసిపోతుంది. ఇక, నేరస్తుడికి స్వతహాగా లోలోపల భయ చిహ్నాలు వుంటాయి. దానివలన నాడీ స్పందన హెచ్చుకాక తప్పదు. ఈ ద్రవం వుపయోగం ముఖ్యంగా ఏమిటంటే నేరస్తుడి భయాందోళనల ఫలితంగా ఏర్పడిన నరాల స్పందన తీవ్రతను బట్టి అతనికి యిచ్చిన చీపురు పుల్ల ఒక అడుగు మేరకు సాగిపోతుంది. ఈ విషయాన్ని మీరందరూ జాగ్రత్తగా గమనించాలి. ఇక, మీరందరూ మీ గదుల్లోకి వెళ్ళి సరిగ్గా పది నిమిషాల తరువాత యిక్కడకు వచ్చి ఆ చీపురు పుల్లలను నాకు యివ్వాలి." అని చెప్పాడు చిరంజీవి.

సుధాకర్‌తో సహా అందరూ ఆ గదిలో నుంచి బయటకు వెళ్ళిపోయారు.

గదిలో చిరంజీవి మాత్రం ఒక్కడే మిగిలిపోయాడు.

అటెండరు తీసుకువచ్చిన సీసాలో యింకా మిగిలివున్న ద్రవాన్ని ఒకసారి చూసి తృప్తిగా మందహాసం గావించాడు. మరో స్పెన్సర్ చుట్ట వెలిగించి, పొగను ఆస్వాదించడంలో లీనమయ్యాడు.

పది నిముషాలు గడిచాయి.

యింట్లోగల సభ్యులందరూ ఆ గదిలోకి వచ్చి తమ చీపురుపుల్లను యిచ్చారు. వాటిని జాగ్రత్తగా ఒక కాగితంలో చుట్టి సోఫాలో

— 18 వ పేజీ చూడండి

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

## చీపురుం పుల్ల —

నుంచి లేచాడు. "నేరస్తు డెవరో తెలిసింది. అయితే ఆ విషయం మీకు యిప్పుడు చెప్పను త్వరలో సుధాకర్ చెబుతాడు" అని చెప్పి సుధాకర్ వైపు తిరిగి "సుధాకర్! ప్లీజ్ ఫాలో మీ...." అన్నాడు.

ఇద్దరూ యింట్లోనుంచి బైటపడి. జీపులో స్టేషనుకు బయలుదేరారు. సుధాకర్ ఆత్రుతను అణచుకోలేక— "ఇంతకీ ఆ నేరస్తుడు ఎవరు?" అని ప్రశ్నించాడు చిరంజీవిని

"నువ్వే. ఎందుకు చేశావు....?" సీరియస్‌గా అన్నాడు చిరంజీవి.

సుధాకర్ ఆశ్చర్యంగా చూశాడు. ఆ తరువాత అంగీకార సూచనగా తలూపుతూ "అవును. నేనే ఆ పని చేశాను. ఎందుకంటే. నువ్వు చాలా కేసుల్ని చాకచక్యంగా పరిష్కరించావు ఎలా పరిష్కరించగలిగావని అడిగినా నువ్వు నాకు చెప్పలేదు. అందుచేతనే. ప్రాక్టికల్‌గా నీ పరిశోధన ఎలా వుంటుందో తెలుసుకోవాలని ఈ ప్లాన్ వేశాను. ఇంతకీ ఆ సీసాలో గల ద్రవం ఏమిటి?" అడిగాడు. మిత్రుడి మాటలకు చిన్నగా నవ్వి.

"ఆ ద్రవం మంచి నీళ్ళే. అయితే అందులో కాస్తంత కర్పూరం కలిపాను. ఇక నా పరిశోధన గురించి నువ్వు ఇంతగా ఇంటరెస్ట్ చూపిస్తున్నావు గనుక అసలు విషయం చెబుతున్నాను. నేను చేసింది చాలా సింపుల్ ట్రిక్ మీ ఇంట్లో వాళ్ళందరూ విద్యావంతులే గదా! మరి అందువల్లనే ఈ చీపురుపుల్లలతో ప్రయోగం చేశాను. కర్పూరం కలిపిన నీటివలన చీపురుపుల్లలమీద ఎటువంటి ప్రభావం వుండదు. నేను చెప్పినట్లుగా అంగుళం మేరకు నేరస్తుడి చేతిలోగల చీపురుపుల్ల సాగిపోదు కాని నేరస్తుడు తన అతి తెలివితేటల్తో అంగుళం మేరకు చీపురుపుల్ల సాగిపోతుందని నా మాటల్ని నమ్మి. అంగుళం మేరకు ఆ చీపురుపుల్లను కట్ చేసేస్తాడు. ఎందుకంటే అతడు నేరస్తుడు కనుక తన చేతిలోగల చీపురుపుల్ల నా మాటల్నిబట్టి ఎలాగూ ఒక అంగుళం సాగుతుంది కనుక తెలివిగా తన బుర్రను వుపయోగిస్తాడు. అప్పుడు ఆ చీపురుపుల్ల నా మాట ప్రకారం నాలుగు అంగుళాలు మాత్రమే వుంటుంది. నువ్వు చేసిన పని కూడా ఇదే. కావలిస్తే చూడు నువ్విచ్చిన చీపురుపుల్ల అంగుళం సాగిపోయిలేదు అంగుళం మేరకు తరిగిపోయి వుంది ఆ అంగుళం పెరుగుతుందని నమ్మి నువ్వు 'కట్' చేసి నా ట్రాప్‌లో పడ్డావు" అన్నాడు. చిరంజీవి చాకచక్యాని. మనసులోనే జోహార్లర్పించాడు సుధాకర్.

ఈ కథ, 1983 ఆంధ్రజ్యోతి డిటెక్టివ్ కథల పోటీలలో బహుమతి నందుకొంది.



వనకన్య: Miss Usha-Sri Raghunath.


WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP

EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*

VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704

NEW YORK, N.Y. 10017

TEL: 212/557-1114/15/54

TLX: WU 128250

## రాక్షసదాసి

-ప్రొ. వేమూరి వేంకటరామనాథం
NAIROBI, KENYA.

(అశోకవనములో సీతకు కాపుగా నియమించబడిన రాక్షస దాసి స్వగతము)

దాసిగ నే నశోకమున మొదల్ గడి తప్పని సాధ్వి జానకీ
శ్రేసము దంచితాంగి పయి తెప్పలు మూయక విప్తయేని యున్
మోసిన కాపులలో కనులు మోడెనొకో యనిమేషవృత్తి, నా
గాసిలు కంటి పాపల యుగమ్ము ధరాత్మజ చిత్రజాలమై.

ఇంతిగ నేలకున్ దిగిన యిందిర నే నిముసమ్ము తప్పనే
కింతగ జూచు భాగ్యము లభించెనె యెవ్వరికేని యా యయో
ధ్యాంతము, రామచంద్రునకు నైనను పెండిలియాడి, భూమిజా
క్రాంత మదీయ వీక్షణ విలాసము రక్కసి వంతొ నేటికిన్?

తమ నీడన్ నిరతాశ్రుధార యగు సీతాదేవినిం జూచి చె
ల్వము శుష్కించి కృశించి యెండి యులప్రోవై రాలు నీ భూజ ప
త్రము లీటెల్ వలె నామె లేజివురు కాళ్ళన్ గ్రుచ్చుకోనట్లు క్షే
త్రము నే నెప్పటి కప్పుడూడ్తు గద సీతా దృగ్దయాస్నిగ్ధనై.

నయనము లెత్తిలా తులగనన్ బిడియమ్మగు బేల తల్లి దృగ్
చయము సతమ్ము నామె పద కంజము లొత్తుచు పొంచియున్న నా
పయిబడు, నెన్ని పున్నములా పండిన యుల్లుల నొక్కసారిగా
కయిపున నున్న తుమ్మెదల గప్పిన లే విరి బారు లట్టులన్.

జానకి నెన్నడున్ గనని సన్మతి పావని లంక లంక వ్య
ర్థానిల ధాటితో తిరిగి యంగము వీడ్చుకు పోవునట్లు, నా
మేని తెలుంగు దర్పణము మీరగ నందున స్థూల ముద్రలౌ
నానన దివ్యరేఖల హొయల్ పసిగట్టి యెఱింగె జానకిన్.

హనుమానుం డెడ దోసిటన్ మలచి స్వీయ ప్రాణముల్ కప్పిరా
మ నిరీక్షా పర పాణి పల్లవము సొంపుల్ నింప గొంపోయెనే,
తన వజ్రాంగుళి ముద్రకావలయు, సీతాభ్యంజన స్నాన వే
ళ నపూర్వమ్మగు బోసి ప్రేవి బిగి చారల్ తెల్పనాకోర్తుకే.

ఈ వనసీమ దాట నెటులేనియు జానకి జారిపోవనటుల్
నే వలపన్ని కాపుదల నిర్వహణ మ్మొనరించు టన్నదే
నా విభు నాజ్ఞ, నిక్కముగ నా ఘటనమ్ము మటొక్కటాయె, నే
క్రైవకు నన్నదల్చి యెవరేనియు చేరని రక్ష సీతకున్.

పుట్టుక జేసి రాక్షసిని, పూనిన వృత్తిని జేసి నిర్దయల్
కట్టిన గూడు నేను, దశకంఠుని వైభవ కీర్తనమ్మె చే
పట్టిన దాస్యధర్మము నిబంధన, యైనను సీత పొందులో
నట్టువ రాలి నైతి గద నా దిన చర్యల నిర్వహింపులో.

(శ్రీ వేమూరి వెంకటరామనాథం గారు ప్రస్తుతము నైరోబీ, కెన్యా లో నున్నారు. ఐయిదు వారాల పాటు అమెరికాకు విచ్చేసిన తరుణంలో, దయతో పై ఎనిమిది పద్యరత్నములను మన జ్యోతికై వ్రాసి యిచ్చారు. కృతజ్ఞులము. వారు NAIROBI లో South Indian Cultural Society నిర్మాపించి "సంస్కృతి" అనే పత్రికకు సంపాదకత్వము వహిస్తున్నారు.)

## వేసవిలో బృందావనం

అందమూ ఆర్ద్రతా హరించుకుపోయి
బృందావనం శుష్కించి
సొమ్మసిల్లింది
కావేరి కళ్ళు చెమ్మగిల్లాయి. కాని
కన్నీటి ధారలు కడుపు నింపుతాయా?
దాహంతో అలమటించే తోట
తాపంతోనే కృశిస్తోంది
పచ్చ పచ్చని పచ్చిక ఎండిపోయి
తైల సంస్కారంలేని తలలా ఉంది
జల యంత్రాలన్నీ పనిలేక పాడుపడి
తడిలేని కళ్ళలా తెరుచుకుని ఉన్నాయి
అయినా.
ఏదో ఆశ. ఏదో అన్వేషణ.
ఒక వెలుగుపువ్వు కోసం
ఒక రాగధార కోసం
ఏ మూలో ఉండకపోవు
ఏ చివరో మిగలకపోవు
ఇక్కడో పూల మొక్క
అక్కడో నీటి ఊటా
ఎదురు చూసిన అందాన్ని రుచి చూపిస్తూ
విన్న కథలు పూర్తిగా అబద్ధాలు కావంటూ
ఎప్పటివో స్మృతుల్ని నిద్రలేపుతూ—
ఎంత మండు వేసవి అయినా
బృందావనం బృందావనమే అనిపిస్తూ

* * *

పెళ్ళయిన పన్నెండేళ్ళకి
పెళ్ళినాటి కలల్ని గుర్తు చేసుకుంటూ
అప్పటినుండి వాయిదావేస్తున్న ఆనందాన్ని
ఇప్పుడు అందుకుందామని
కష్టపడి వచ్చారు. కుటుంబరావూ
కుటుంబమూ.
యుగళ గీతంలా విహరించకపోయినా
బృందగానంలా సంచరిద్దామని వచ్చారు.
వసంతం వెళ్లిపోయినా పర్వాలేదు
శిశిరం రాకుండా త్వరపడి
వేసవిలో అయినా చూద్దామని వచ్చారు
జీతం చాలని భర్త
ఓపిక చాలని భార్య
లోకం తెలియని పిల్లలూ-
సగటు మధ్యతరగతి కుటుంబం
వాళ్ల కళ్లకి ఎలా ఉంది బృందావనం ?
ఊహించినంత బాగులేదో
బాగుండడం అంటే ఇంకా ఏమిటో
తెలియక.

ఉన్నదాన్ని చూసి ఆనందించాలో
లేనిదాన్ని తల్చుకుని నిరాశపడాలో
తెలియక.

ఏడుస్తున్న పిల్లల్ని ఎత్తుకుంటూ
పీకుతున్న కాళ్ళని ఈడ్చుకుంటూ
ఓ గాలి తెర వీస్తే హాయిగా నిట్టూర్చి
ఓ నీటితుంపర వస్తే పరవశించి—
గార్డెన్ అంతా కవర్ చేస్తున్నారు
కుటుంబరావూ కుటుంబమూ.

* * *

అప్రయత్నంగా
కుటుంబరావు నోట వెలువడింది
పదిహేనేళ్లై నలుగుతున్న పాట —
"రావె రాధా రావే రాధా....."
ఒక్క సారిగా
బృందావనం వెలిగింది
ఆమె కళ్ళలో.
పన్నెండేళ్ళ తర్వాత
యౌవనవనం తిరిగి గుబాళించింది.
వేసవి ఎదలో చల్లటి జల్లు కురిసింది.

—కె. గోదావరి శర్మ

## తరుముతున్న కాలం

తరుముతున్నది తరతరాలుగా కాలం
దాహంతో, ఆకలితో పరుగెత్తజాలం

దారి పక్కన వట తరుచ్ఛాయలు
తమ వొడిలో పవళించమని పిలుపులు !

అల్లదే ! పరుగెడుతున్న చల్లని సెలయేరు
అందిస్తుంది జీవనాధారమైన నీరు

కాలం వెంట పరుగెత్తాలనే తాపత్రయం
కాళ్ళకు రాళ్ళ దెబ్బలు; తనువు రక్తమయం !

అందరూ పరుగెత్తుతున్నారు బ్రహ్మాండాన;
చందమామ, తారకాభామ, ఆదిత్య హయసేన;

రాత్రిని తరిమే పగలు, పగలును తరిమే రాత్రి
రాత్రీ, పగలూ బొంగరంలా తిరుగుతున్న ధాత్రి

ఆగితే పడిపోతుంది భూగోళం
ఆగితే విడిపోతుంది రవి గోళం

పరుగెత్తితే శరీరానికి బలం !
పరుగెత్తితేనే వ్రాయగలదు కలం !!

తరుముతున్న ఈ కాల వ్యాళాన్ని
తప్పించుకుని యే వొడిలోనో గడుపుతా జీవితాన్ని:

అదిగో ! ఆ దీపం వెలిగించే అంగన చేలాంచలం
అలసిపోయిన ఈ కవి విశ్రమించే గుడారం !

—డాక్టర్ దాశరథి

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

MAIL ORDERS EXUCETED PROMPTLY

BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

# దేముడి కోరిక

డా. భావరాజు పరబ్రహ్మమూర్తి
PARSIPPANY, N.J.

(ఈ రచన చాలా సంకోచంతో వ్రాస్తున్నాను. చదువరులు తప్పుగా అర్థం చేసుకోరని భావిస్తున్నాను. ఇందులో పూజారి సంఘటన నిజంగా జరిగినదే. మిగిలినవి కల్పితాలు.

"మా భజన కేముంది లెండి. తరచు చేస్తూనే వుంటాం. ఈ రోజున భారతదేశంలో పల్లెటూళ్ళ అభివృద్ధికి మీరు చేస్తున్న సహాయం గురించి, ఆ కార్యక్రమాల గురించి మీరు చెప్పిన విషయాలు మేము చేసే భజన కన్నా ముఖ్యం" అన్నారు పూజారి గారు ఒక దేవాలయంలో.

"అబ్బే! ఈ శనివారం అసలు వీలవదండి. సత్య పూజ చేయిస్తున్నాం. ఆ సంఘసేవకి సంబంధించిన మీటింగుకు రావడం కుదరదు." అన్నారు ఒక భక్తులు.

ఏడాది క్రితం ఇండియా నుండి వచ్చిన ఒకాయన ఈ దేశంలో ఉపన్యాసాలు ఇచ్చారు. మనదేశంలో పల్లెటూళ్ళలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆడవాళ్ళు ఏకమై, పొదుపుగా డబ్బు దాచుకుని, చిన్న చిన్న వ్యాపారాలలో తమంతట తాము జీవితంలో నిలద్రొక్కుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు వర్ణించారు. ఈ సమయంలో ఈ ప్రదేశంలో జరిగిన మీటింగులకి ఎంతోమంది వచ్చారు. ఆసక్తి చూపించారు. ఈ విధంగా ఇతరులకి, అందులో మనదేశంలో అవసరమయిన వాళ్ళకి సహాయం చేయడం ముఖ్యమని, చేయగలిగిన సహాయం చేశారు. కానీ, కొంతమందికి ఇటువంటి "మానవసేవ" ముఖ్యమనిపించలేదు తమ "మాధవసేవ" ముందు.

ఆ పూజారిగారు అన్నది విని చాలా ఆశ్చర్యం, ఆనందం పొందాను. గుడి, అందులో పూజలు చేయించడం ఆయన ఉద్యోగం. అదే ఆయన పొట్టకూడు. అయినా సరే, సంఘసేవ ఆయనలో పోటీకి రాదని గమనించారు. నిజానికి దేముడే మాట్లాడి, తన కోరిక తెలుపుతే "మానవసేవే తన సేవ" అని అనవచ్చునని ఆ పూజారిగారు ఊహించారు. ఇల్లాంటి పూజారులు వుంటే దేముడి అవసరం లేదేమో!

తరచు గుడికి వెళ్ళే అలవాటు లేని నేను చాలా కాలం దేముడనే ఊహ, గుళ్ళు, పూజలు ఎందుకా అని ఆలోచించాను. అవి అనవసరం అనే ధైర్యం లేకపోయింది. అవి అవసరం అని నిరూపించడానికి పెద్దవాళ్ళ ఉపన్యాసాలు, వ్రాసిన పుస్తకాలు ఉపయోగపడలేదు.

దేముడు, గుడి, పూజలు.. ఇవి మనశ్శాంతిని, అందువలన ఆరోగ్యాన్ని ఇస్తాయి అని అంటే అంతకంటే మరేం కావాలి అని అంగీకరించాను. పుట్టిన మతం, బంధుమిత్రులు, సంఘం చెప్పిన వాటికి వ్యతిరేకంగా ఉండడంలో అర్థం లేదు. అవసరం లేదు అంటే అదే నిజమే ననిపించింది. నిజానికి ఎవరి నమ్మకాలను బట్టి వాళ్ళు దేముడిని తలచుకొంటారు. అదే హిందూ మతంలో వున్న గొప్పదనం.

దేముడు, మతంలో నమ్మకం లేదని చెప్పుకునే నాస్తికులూ ఉన్నారు. ప్రస్తుతం ఆంధ్రలో వీళ్ళు మెచ్చుకోదగిన సంఘసేవ చేస్తున్నారు. కుల, మత భేదాలు లేకుండా సంఘసేవ చేయడం నాస్తికులయితేనే కుదురుతుందని వీరి నమ్మకం. ఏమైనా కానీ, దేముడి నిజం కోరిక మానవసేవే అయితే ఈ సంఘసేవ చేస్తున్న నాస్తికులని నరకానికి పంపడు. అటువంటి దేముడు తనకు తరచు పూజలు చేస్తూ, తాను సృష్టించిన మిగతా మనుష్యులను వెలిచెయ్యాలని వాళ్ళ గురించి ఏమనుకుంటాడు? రకరకాలైన పాపాలు చేస్తూ, చేయిస్తూ, వాటిని కడుక్కోవడానికి తన దగ్గరకు వచ్చే వాళ్ళను ఏం చేస్తాడు? పాపం!!

నా ఆలోచనలు ఇంకా ముందుకు వెళ్ళాయి – దేముడి-గుడి అవసరాల గురించి. ఎంతో భక్తితో పూజలు చేసే కుటుంబాల ఓడలు బండ్లయాయి. దేముడిలో ఏమాత్రం నమ్మకం లేకపోయినా ఆరోగ్యంగా, ఐశ్వర్యంలో వున్నవాళ్ళూ వున్నారు. ఈ తేడాలకు అర్థం? ఆరోగ్యం - అనారోగ్యం, ఐశ్వర్యం - పేదతనం, శాంతి - అశాంతి, సుఖం - దుఃఖం -- ఇటువంటి ద్వంద్వాలకి, దేముడి మీద నమ్మకానికీ సంబంధం ఉందా?

అయితే ఈ ప్రశ్నలలో, ఆలోచనలలో కొన్ని నిర్ణయాలకు వచ్చాను. మనస్సులోని సుఖం, శాంతి మనస్సులోనే పుడుతుంది. బయట నుండి రాదు. డబ్బువలన రాదు. (అందుకనే "ధనమూలం" బదులు "మనోమూలం - ఇదం జగత్" అంటే బాగుంటుంది.) ఈ మనశ్శాంతికి ఏది తోడ్పడుతే దాన్నే అనుసరించండి. దేముడి గుడికి వెళ్ళడం అవసరమనుకుంటే అదే చేయండి. అది అవసరం లేకపోతే చుట్టుప్రక్కల వాళ్ళ కోసరమని వెళ్ళకండి. కానీ దేముడికే విలువనిచ్చి మనుష్యులను మర్చిపోకండి.

సంఘసేవ దృష్టిలో చూస్తే గుడివలన అనేక ఉపయోగాలున్నాయి. మనదేశంలో, ముఖ్యంగా చిన్న వూళ్ళల్లో గుళ్ళ వలన జరిగే పనులు, ప్రణాళికలు మీకు తెలిసినవే. డబ్బున్న గుళ్ళు పేదవాళ్ళను పోషించాయి. కళాశాలలను కట్టించాయి. ఇల్లాగ జరిగినన్నాళ్ళూ ఆ గుళ్ళో దేముడున్నాడా, లేడా అనే ప్రశ్న అనవసరం. దేముడు ఎందుకు? గుడి ఎందుకు? అనే ప్రశ్నలకి అర్థం లేదు. ఈ గుళ్ళ ద్వారా అవసరమైన సంఘసేవ జరుగుతుంది. అదే దేముడి కోరిక, మనకు తృప్తి! మరొక్కమాట. అటువంటి సంఘానికి ఉపయోగపడే పనులేవీ జరుపకుండా, యాంత్రికంగా పూజలు జరుపుతూ, పేరు కోసం భక్తులు వెళ్తూ వుండే గుడి ఎందుకా? అనే సందేహం కూడా కలుగుతుంది.

## శ్రీ ఘండికోట వేంకట సుబ్బారావు గారికి వీడ్కోలు

గత ముప్పదియైదు సంవత్సరాలుగా న్యూయార్కు తెలుగులకు అండదండగా నిలిచి, మన తెలుగు సంఘములకు, తెలుగు సంస్కృతీ వ్యాపనకు అత్యంత తోడ్పడిన **పూజ్యులు మాననీయులు శ్రీ ఘండికోట వేంకట సుబ్బారావు దంపతులు**. 34 సంవత్సరములు న్యూయార్కు ఐక్యరాజ్య సమితిలో పెక్కు పదవులు నిర్వహించి, చివరకు ఇంధనశాఖ డైరెక్టరుగా పదవీ విరమణ జేసి జూన్ 23, 1985న స్వగ్రామమైన తణుకులో తమ శేష జీవితమును గడుపుటకు తరలి వెళుతున్నారు.

శ్రీ సుబ్బారావు గారు విజయనగరం ఆస్థాన పండితులుగా వుండి పదవీ విరమణ జేసిన సుప్రసిద్ధ వేదపండితులు శ్రీ ఘండికోట సుబ్రహ్మణ్యశాస్త్రి గారి కుమారులు. రాజమండ్రిలో జననము. జిట్టిగ, నరేంద్రపురం, తణుకు, విశాఖపట్టణం, విజయనగరం, బెంగుళూరు, మద్రాసు, న్యూయార్కులో విద్యాభ్యాసము గావించారు. తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషలలో పండితులు. 1949 నుండి వారు సంఘ కార్యక్రమములలో ఉత్సాహంతో పాల్గొనేవారు. 1951 లో న్యూయార్కు U.N. లో చేరిన లగాయితు ఉద్యోగరీత్యా ఆర్థికాభివృద్ధి, సహజ వనరుల అభివృద్ధి, పెట్రోలియం, సహజవాయువులు, గ్రామీణ విద్యుదీకరణ, భూగర్భ వనరులకు సంబంధించిన అంతర్జాతీయ సదస్సుల నెన్నింటినో నిర్వహించి, కొన్ని సదస్సులకు అధ్యక్షత వహించారు. ఇవేగాక పెక్కు సాంఘిక కార్యక్రమములను కూడా చేపట్టారు. 1950 దశాబ్దములో SOUTEI EAST ASIA ASSOCIATION, INDIA STUDENTS' ASSOCIATION వ్యవస్థాపకులలో ఒకరు. న్యూయార్కు తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము ఏర్పాటులో తోడ్పడ్డారు. న్యూయార్కు హిందూ దేవాలయం, భారతీయ విద్యాభవన్ న్యూయార్కు కేంద్ర, సత్యసాయీ భజన మండలి, గీతా అధ్యయన మండలి, ఐక్యరాజ్యసమితి సత్యసాయీ అధ్యయన మండలి మొదలగు ఆధ్యాత్మిక సంస్థల ఏర్పాటులలో పాత్ర నిర్వహించారు. హిందూ దేవాలయములో భగవద్గీతను గూర్చి పెక్కు ఉపన్యాసముల నిచ్చారు. మన తెలుగు సంస్థల కార్యక్రమములలో క్రమము తప్పకుండా హాజరయి, వారి సతీమణి లక్ష్మీదేవి, కుమారులు అర్యమ, రమేష్, మనోహర్, రవిశంకర్, సంజయ్ లతో పాటు ఎన్నోవిధములుగా సహకరించారు. మొట్టమొదటి ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనములో సాంస్కృతిక, Discussions, Art కమిటీలకు అధ్యక్షులుగా నుండి తమ అమూల్య సలహాలను, సహాయాలను అందజేశారు. తెలుగు కళా సమితి కార్యక్రమములలో పాల్గొని శుభాశీస్సుల నందజేశారు. ఇన్ని సంవత్సరములు విదేశ జీవనము సాగించి, అమూల్యమైన అనుభవాలను, ప్రజ్ఞలను సంపాదించి తణుకుకు వెళ్తున్నారంటే తణుకు ప్రజలు అదృష్టవంతులు.

శ్రీ ఘండికోట వేంకట సుబ్బారావు, లక్ష్మీదేవి దంపతులకు భవిష్యత్తులో అంతా శుభమే చేకూరాలని ప్రార్థిస్తున్నాము. ఆయన అనుభవంతో కూడిన సలహాలు మనకు లభిస్తవనే ఆశిస్తున్నాము.

మీ యందరి తరఫున శుభాకాంక్షల నందజేయుచున్నాము.

—— (తెలుగు కళా సమితి)


# PAUL R. RAJAN

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

## MANGALA GOURI MANIKONDA

Real Estate Sales Representative

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

CONTACT ME AT (201)-297-7422 (Res)
(201)-297-1800 (off)

మిత్రులందరికీ వందనములు.

జూన్ 15, 1985 న MORRISTOWN HIGH SCHOOL AUDITORIUM లో మా అమ్మాయి కుమారి పద్మప్రియ భరత నాట్య రంగస్థల ప్రవేశమునకు బహు సంఖ్యలో వచ్చి ఆరోజు కార్యక్రమమును జయప్రదము గావించినందులకు మేము మీకు సర్వదా కృతజ్ఞులము. ఆరోజు MORRISTOWN మేయరు HONORABLE EMILIO J. GERVASIO ముఖ్య అతిథి గా వచ్చి JUNE 1985 MORRISTOWN లో FESTIVAL OF INDIA నెలగా PROCLAMATION ఇచ్చారు. ఆ కార్యక్రమమునకు TRI-STATE Area నుండి సుమారు 800 మంది దాకా వచ్చి పద్మప్రియకు ప్రోత్సాహమిచ్చారు. అమెరికన్ మిత్రులు సుమారు 200 మంది వచ్చి Dance Recital [illegible] మెచ్చుకున్నారు..

మరొక్క సారి మీకు కృతజ్ఞతలు తెలుపుతూ

— రామకృష్ణ జొన్నాడ

— సావిత్రి జొన్నాడ.

# THE TOWN OF MORRISTOWN

Emilio J. Gervasio, Mayor

## Proclamation

Whereas, President Ronald Reagan has dedicated the year-long 1985-1986 FESTIVAL OF INDIA; and

Whereas, the Festival will memorialize the Late Prime Minister Indira Gandhi; and

Whereas, Prime Minister Rajiv Gandhi, son of the late Prime Minister, will inaugurate the Festival in the month of June, 1985;

Whereas, the Festival will be an excellent vehicle for the people of the United States to learn of one of the world's most ancient and vibrant civilizations; and

Whereas, the community joins with Savitri and Rama Jonnada in the debut of their daughter Pada Priya Jonnada in memory of the late Prime Minister.

NOW, THEREFORE, in recognition of this memorial event, I, EMILIO J. GERVASIO, Mayor of the Town of Morristown, proclaim the month of June 1985 FESTIVAL OF INDIA.

Signed: Emilio J. Gervasio
Emilio J. Gervasio, Mayor

Dated: June 1, 1985


# VUTHOORI KASHINATH, M.S.

*INSURANCE AND FINANCIAL SERVICES FOR INDIVIDUALS AND PROFESSIONALS*

**CURRENTLY SERVING PROFESSIONAL AND BUSINESS PEOPLE FROM INDIA.**

EXPERT ADVICE ON
*LIFE INSURANCE, DISABILITY INCOME,*
*RETIREMENT INCOME,ESTATE PLANNING*
*PROFESSIONAL CORPORATIONS AND ALL*
*YOUR OTHER NEEDS.*

CALL **(201)836-4932, (212)867-4743**
P.O BOX 164, TEANECK, N.J. 07866.

UNCUT FULL LENGTH ORIGINAL TELUGU MOVIES
VHS VIDEO CASSETTES

